జమీన్‌రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 48
27-11-1987
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

శ్రీనివాసులురెడ్డి ఆరోపణలతో ఇంటా బయటా

చంద్రబాబుకు పెద్ద అగ్నిపరీక్ష!

(హైదరాబాదు వృత్తాంతం)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రకటనలతో పత్రికలు హోరెత్తి పోతున్నాయి. జనానికి విసుగు పుడుతున్నా పత్రికలకు విసుగు పుడుతున్నట్లులేదు. శ్రీనివాసులురెడ్డి రోజూ ఒక ప్రకటన, ఒక ప్రశ్నావళి, ఒక పదకవిత- ఇలా మూడు నాలుగు అంశములకు తక్కువ కాకుండా పత్రికలకు సరఫరా చేస్తున్నారు. అవన్నీ ఎక్కువభాగం పత్రికలలో చోటు చేసుకుంటున్నాయి దీంతో మరింత ఉత్సాహంగా శ్రీనివాసులురెడ్డి ప్రకటనలు, ప్రశ్నలు గుప్పిస్తున్నారు. కాని ఆయన వెలువరిస్తున్న ప్రకటనలు, శ్రీనివాసులురెడ్డి వేస్తున్న ప్రశ్నలు విషయపరంగా, రాజకీయ పరంగా కూడా పొంతన, పోలికలేవు. ఎందుకంటే శ్రీనివాసులురెడ్డికి రాజకీయ

శీనయ్యకు స్థిరత్వంలేదు, సిద్ధాంతంలేదు, ఆయన ప్రకటనలలో పొంతనలేదు.

స్థిరత్వంలేదు; సిద్ధాంతంలేదు; ఆయన చేస్తున్న ప్రకటనలకు కూడా ఒకదాని కొకటి పొంతనలేదు అయినా శ్రీ ఎన్.టి. రామారావుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు కాబట్టి అవి చెల్లిపోతున్నాయి. కొంతకాలంపాటు ఇలాగే చెల్లిపోతాయి కూడా! వాటి ప్రభావం ప్రజలపై ఏ విధంగా వుండబోతున్నదనేది కాలక్రమేణా గాని తెలియదు. వెంటనే తెలుగు



దేశం పార్టీపై మాత్రం దాని ప్రభావం పెద్దగా కనిపించడంలేదు. శాసనసభ్యులలో ఎవరూ శ్రీనివాసులురెడ్డి వెంట నడిచే ఉత్సాహంలోలేరు. తెలుగుదేశం

రోజూ ఒక ప్రకటన, ఒక ప్రశ్నావళి, ఒక పదకవిత... రెడ్డిగారి దినచర్య!

శాసనసభ్యులలో, మంత్రులలో అసంతృప్తి వున్నవారు అనేకులు వున్నా, వారికి నాయకత్వం వహించగలిగే లక్షణాలు, ధైర్యస్థైర్యాలు శ్రీనివాసులురెడ్డికి వున్నాయని వారు విశ్వసించడంలేదు. అందువల్ల వారంతా రామారావుతోనే వుండిపోతున్నారు. అంతమాత్రాన శ్రీనివాసులురెడ్డి ఆరోపణల పరంపరవల్ల ఎటువంటి ప్రభావం వుండకుండా, నష్టంజరగకుండా తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వం తప్పించుకుంటుందని అనుకోలేము. ఎందుకంటే అధికారంలో వున్న పార్టీలో అంతర్గతంగా ఎటువంటి కుమ్ములాటలు చెలరేగినా, అవినీతి ఆరోపణలు వచ్చినా అవి రామారావు పార్టీకి, పార్టీ నాయకత్వానికి ఎంతో కొంత దెబ్బతీస్తాయి. అదే ఇప్పుడు తెలుగుదేశం నాయకత్వానికి కూడా ఎదురవుతున్న సమస్య. తెలుగుదేశం పార్టీకి, ప్రభుత్వానికి సర్వసైన్యాధ్యక్షుడు అయిన శ్రీ రామారావుపై దీని ప్రభావం నేరుగా కొంతవరకే పడవచ్చుగాని, శ్రీనివాసులురెడ్డి విమర్శలవల్ల, ఆరోపణలవల్ల బాగా దెబ్బతినే వ్యక్తి శ్రీ చంద్రబాబు నాయుడు. శ్రీ రామారావు ఆశీస్సులతో,

—కొరవ 7వ పేజీలో

ఇది విద్రోహం కాదా?

పార్టీ ఏదైనా కావచ్చు. ముఖ్యమంత్రి రామారావు ఎంత చెడ్డవాడైనా కావచ్చు, వాలుగేళ్ళ వమ్మి నలుంటుగా వుండి, పార్టీ-ప్రభుత్వం చేసిన ఘోరాలలో, పాపాలలో ప్రధాన భాగస్వామి అయి, నమ్మకం సంపాదించుకుని, దైవ సమానుడుగా తానే అభివర్ణించిన ఆ ముఖ్యమంత్రిని, ప్రపంచంలో తెలుగుదేశం వంటి ప్రభుత్వమే లేదన్నాయన దీనిని తానే బల్లగుద్ది వాదించిన మాజీ రెవెన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులరెడ్డి ఆ ప్రభుత్వాన్ని బజారుపాలు చేయడం, తన పూర్వపు మాటలకు ప్రత్యక్ష విరుద్ధంగా తానే మాట్లాడడం విద్రోహం క్రిందకు రాదా? ఆశ్రయంలేని తనకు మంత్రివర్గంలో పెద్దపీట వేసి పెద్దరాజ్జీ చేసిన వ్యక్తి నంగ చంలేకుండా వెన్నుపోటు పొడవడం విద్రోహం క్రిందకు రాదా?

తెలుగుదేశం నుండి, రామారావు

మనలోమాట

మంత్రివర్గం నుండి బయటపడి నానిగుట్టన్ రట్టు చేస్తున్న శ్రీనివాసులరెడ్డిని ఆ పార్టీ వ్యతిరేకులుగా వున్నవారు వాస్తవంగా అభినందించాలి; ముఖ్యమంత్రి మీద, ఆయనల్లుడు చంద్రబాబుమీద చేస్తున్న అవినీతి ఆరోపణలను ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీవారు రాజకీయంగా వుపయోగించుకొని ప్రయోజనం పొందాలి కాని పైకి మాట్లాడకపోయినా, శ్రీనివాసులురెడ్డి చేసిన పనిని ఆయన అనుకూలురే హర్షించలేకపోవడం, సమర్థించలేకపోవడమేకాదు, తప్పు ద్రోహం క్రింద భావిస్తున్నారు; ఆయన అటువంటి విద్రోహానికి పూనుకొని వుండకూడదని అభిప్రాయపడుతున్నారు. తెలుగుదేశం ప్రత్యర్థులు పలె శ్రీనివాసులురెడ్డిది మరీ ఇంత అవడగుండా అని ముక్కుమీద వ్రేలేసుకుంటున్నారు.

—కొరవ 7 వ పేజీలో

నేటి నీ నంబర్ ఎంతయ్యా?

నంబర్ టూ శీనయ్యా!
నేటి నంబరెంతయ్యా?
కాంగీలో చేరుతున్నావు
దేశంలో చలిపించా?
పదవి ఊడింది
పార్టీ వెలిపింది
ఎమ్మెల్యే దక్కింది
వేలిపార్టీ ఏదయ్యా?
నాడు ఎన్టీఆర్‌ను
దైవ స్వరూపుడు,
లేకి నేడా అన్నావు
మెడకోసిస్తా
ప్రాణమిస్తానన్నావు!
రాజీవ్‌పై
గంతెత్తేసావు
జనార్దనునిపై
జగడమేసావు
శివశంకరునిపై
శివమెత్తి ఎగిరావు
వెంగళరావును
విడిలించి వదిలావు
గవర్నరుపైకూడా
ధ్వజమెత్తినావయ్యా
బిట్ల మంత్రిగా
ప్రసిద్ధి కెక్కావు
నేడు ఎన్టీఆర్‌ను
అవినీతి పరుడు,
నియంత అంటున్నావు
రాయి బండ రం
బయటేస్తున్నావు
అవినీతిపై
పోరాటమంటున్నావు
నాటికి, నేటికి
నీలో ఎంతతేడా!
ఆ అన్నకు తగిన
తమ్ముడివే!
నీ రాజనీతికి
నా జోహార్లు
ఓ శీనయ్యా!
ఓహో శీనయ్యా!
మీ స్వార్థంకోసం
ప్రజలను
పిచ్చివాళ్ళను
చేయకండయ్యా!!

—ఎల్. వి. రావు

శీనయ్య దారి ఎటు?

* కాంగ్రెస్‌లో చేరుతాడా?
* కాంగ్రెస్ మరీ సిగ్గు విడిచి చేర్చుకుంటుందా?
* నాదెండ్లవలె పతనం తప్పదా?
* వి. పి. సింగ్ అవుతాడా?
* స్వతంత్రుడుగా వుండిపోతాడా?

ప్రభుత్వం నుండి తొలగింపబడిన శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి భవిష్యత్తు ఏమిటి? ఆయన ఏ పార్టీలోనైనా చేరతారా లేక స్వతంత్రుడుగానే వుండిపోతారా? ఇదే పరిస్థితుల్లో ఎన్టీ రామారావు మరో సారి మధ్యంతర ఎన్నికలకే వెళ్లితే అప్పుడు శ్రీనివాసులురెడ్డి ఏం చేస్తారు? ఏపక్షాన చేరుతారు? కాంగ్రెస్‌లో చేరుతారా? అయితే కాంగ్రెస్ మరీ అంత సిగ్గువిడిచి వ్యవహరిస్తుందా? లేక నాదెండ్ల భాస్కరరావు వలె శ్రీనివాసులురెడ్డి రాజకీయంగా పతనం చెందుతారా? లేక వి. పి. సింగు రాజీవ్‌పైన ధ్వజమెత్తి వేరే జెండా ఎగురవేసినట్లు, ఈయనా రామారావును దద్దరిల్లజేసే ప్రత్యేకంగా ఒకపార్టీ పెట్టుకుంటారా?

శ్రీనివాసులురెడ్డి భవిష్యత్తునుగూర్చి ఇన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి; ఇన్ని అనుమానాలు కలుగుతున్నాయి. వీటి సమాధానం చెప్పగలిగినవారు శ్రీనివాసులురెడ్డిగారే. అయినా, ఆయన గత రాజకీయ చరిత్ర తెలిసినవారు శ్రీనివాసులు రెడ్డి ఏదారి పట్టబోతారో, కొంతవరకైనా పూహించగలగొచ్చు. కాని గతానికి, ప్రస్తుతానికి ఆయన వ్యవహారంలో కల్లగ్రిందుల మార్పు ఏదైనా వచ్చివుంటే చెప్పలేము. శ్రీనివాసులురెడ్డిగారి పూర్వపుస్థాయివేరు నేటి స్థాయి వేరు. ఆనాడు పదిమందిలో ఒకడు, రాష్ట్రస్థాయిలో బలహీనుడు; ఈనాడు నంబరు-టు గా నాయకత్వస్థాయికి ఎదిగారు. ఆయన ధ్వజం ఎత్తగలిగింది ఆనాడు ఒక్క జనార్దనరెడ్డి మీదనే; ఈనాడు రాజీవ్‌నే కాదు, రీగన్‌ను కూడా దూషించే స్థితికి వచ్చాడు. ఆనాడు ఆయన జిల్లాకే పరిమితం; ఈనాడు రాష్ట్ర వ్యాప్తం. ఆనాడు ఆయన ఆర్థికంగా బలహీనుడు; ఈనాడు సంపన్నుడు. ఈవిధంగా చెప్పుకుంటూపోతే

—కొరవ 8 వ పేజీలో

పినాకి శీరం

"దొంగలు పడిన ఆరు నెలలకు"

సామెతలు పూరకే పుట్టలేదు; అపార మైన అనుభవంతో అదితూరి శాశ్వతంగా నిలిచిపోయేటట్లు చెప్పిన సూత్రాలవి.

దొంగలు పడిన ఆరునెలలకు.... అనే సామెతకు సజీవ తాజా సాదృశ్యం శాసన సభలో కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ ఎం బాగారెడ్డిగారి రాక! ఆయన తుఫాను బాధితులను పరామర్శించడానికి వచ్చారట. ఎప్పుడు తుఫాను; ఎప్పుడు ఆయనరాక? ఆకాశ దారాన మామూలు పరిస్థితులు నెలకొన్న తర్వాత ఆయన ఇప్పుడు ఏమిచూస్తారు? ఎవరిని పరామర్శిస్తారు? శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాబట్టి, బహుశా కాంగ్రెస్ శాసన సభ్యులనుచూస్తే వారిని విచారిస్తే తుఫాను బీభత్సాన్ని చూచినట్లు, బాధిత ప్రజలను పరామర్శించినదాంతో సమాన మని ఆయన భావించి వుంటాడేమో?

శాసనసభలో ప్రతిపక్ష నాయకుడంటే క్యాబినెట్ హోదాగల వ్యక్తి పాలనాధికారాలు తప్ప, మంత్రులకుండే అన్ని సౌకర్యాలూ ఆయనకు వుంటాయి. అటువంటినాయకుడు తుఫాను ఇంటికిపోయిన తర్వాతనా వచ్చేది? నన్నడిగితే రాష్ట్రంలో పార్టీ ప్రస్తుతం వున్న పరిస్థితుల్లో ముఖ్యమంత్రి కంటే ముందు వచ్చి పోయివుండవలసినవాడు బాగారెడ్డి; అటువంటి బాగారెడ్డి వారువీరు అందరూ వచ్చి కలియతిరిగిపోయిన తర్వాత మొక్కుబడిగా ఇప్పుడు రావడం ఎందుకు? ఇది నాయకత్వ లక్షణం కాదు!

ప్రతిపక్ష నాయకుడికి మంత్రికంటే హంగులన్నీ వుంటాయన్నాను గదా. అంటే పి. ఎ. లు, స్టెనోలు, ఆఫీసు తదితరాలన్నీ వుంటాయి. అటువంటి నాయకుడు తాను జిల్లాకు వస్తుంటే జిల్లాలోని ముఖ్యులైన కాంగ్రెస్ వాదులకు తన కార్యక్రమాన్ని నేరుగా కబురంపే ఏర్పాటుకూడా చేయలేరా? పాపం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె వి. సుబ్బారెడ్డిగారైనా ముందుగానే తెలియ జేశారనుకోండి!

పత్రికా విలేఖరుల సమావేశం సుబ్బారెడ్డిగారి ఇంటివద్ద ఏర్పాటు చేశారు; ఆయన శాసనసభ్యుడే కాకుండా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుకూడా అందు వల్ల దాన్ని ఆక్షేపించలేము. పైగా భోజనంపెడతాను రమ్మంటే పత్రికా విలేఖరులు రారా? కాని ఆ సమావేశం సకాలంలో జరిగినట్టులేదు. పూర్వం కమ్యూనిస్టుపార్టీ మహానాయకుడు స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరువస్తే పార్టీ ఆఫీసులోనే దిగేవారు; అందరినీ అక్కడే కలుసుకొనేవారు. అట్లనే కాంగ్రెస్ బాగారెడ్డికూడా జిల్లా కాంగ్రెస్ ఆఫీసులో కాంగ్రెస్ వాదులను కాని, పత్రికా విలేఖరులనుగాని కలను కొనివుంటే ఎంత బాగుండేది? రానివల్ల కనీసం నెల్లూరులో బ్రహ్మాండమైన కాంగ్రెస్ భవనం ఒకటి వున్నదనే సంగతి వినడంకాకుండా స్వయంగా చూడటానికైనా అవకాశంవుండేదిగదా? శాసనసభలో బహుశా అందరికంటే సీనియర్ సభ్యుడు బాగారెడ్డిగారే వనుకుంటాను అటువంటి పెద్దవాడికి ఇటువంటి స్వల్ప సూక్ష్మాలు చెప్పగలిగినవాణ్ణా నేను?

ఈ వివాదం ఎందుకు?

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిని మంత్రి వర్గం నుండి బర్తరఫ్‌కు సంబంధించి మంత్రిగారి వర్గంలో వుండిన మూవాన్ని విడవలూరు - కొడవలూరు - కోవూరు మండల అధ్యక్షులు పటాపంచలు చేశారు. శ్రీనివాసులురెడ్డి బర్తరఫ్ ఒక

—కొరవ 8వ పేజీలో

శ్రీనివాసులురెడ్డి చార్జిషీట్!

[శ్రీనివాసులురెడ్డి ఆరోపణల చిట్టా రోజు రోజుకు హనుమంతుడి తోకవలె పెరిగి పోతున్నది. అవి అన్నీ ఇక్కడం పొందుపరచ శక్యం కాకపోయినా, ముఖ్యమైనవి ఏర్చి, కూర్చి అందిస్తున్నాము. గత వారం 21 ఇచ్చాము. ఈ వారం (24 తేది వరకు) మరికొన్ని. తరవండి]

22. ఇంటలిజెన్సు డి. ఐ. జి. శ్రీ హెచ్ జె దొరతో కలిసి ముఖ్యమంత్రి

ఈ వారం 21

కావడానికి చంద్రబాబునాయుడు కుట్ర పన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చెయ్యగలనని ఇంటలిజెన్సు విభాగం అధి పతి హామీ ఇచ్చారు.

23. రాజమండ్రి సమీపంలోని గోదావరి సైఫుడ్ కంపెనీ నుండి చంద్రబాబు నాయుడు రెండుకోట్ల రూపాయలు లంచం తీసుకుని, అక్కడవరకే చెట్లు కొట్టుకోవడానికి ప్రభుత్వంనుంచి అనుమతి ఇప్పించాడు. తద్వారా రాష్ట్రప్రభుత్వానికి 16 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది.

24. తిరుపతిలోని విష్ణుప్రియ హోటల్ రిజిస్ట్రేషన్ విషయంలో చంద్రబాబునాయుడు చెప్పినట్లు నడుచుకోనందుకు రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ గోపాలరెడ్డికి తీరని అన్యాయం చేశారు.

25. చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ వచ్చిన శ్రీ రామిరెడ్డి ఫైలును ఎన్టీఆర్ అనుమతితోనే ఒక కేబినెట్ మంత్రి తొక్కిపట్టి ఉత్తర్వులను అమలు కానీయకుండా అడ్డుపడ్డారు.

26. గండిపేట, నాచారం, నిమ్మకూరుల్లో ముఖ్యమంత్రి సొంత భూముల్లో ఉద్యానవనశాఖ మొక్కలునాటి పోషిస్తున్నది. ఇది అధికార దుర్వినియోగం.

27. ముఖ్యమంత్రి స్వగృహంలో ముఖ్య అతిథుల పేరుమీద ప్రభుత్వం నెలకు కొన్నివేలు ఖర్చు పెడుతోంది. ఈ వివరాలు ప్రజలకు చెప్పాలి.

28. రామకృష్ణా స్టూడియో, రామకృష్ణా ఎస్టేట్, నాచారం ఆశ్రమాలపై ఎన్నో రాయితీలు పొందారు. రాయితీలు ఎన్టీఆర్ కుటుంబానికే పరిమితమా?

29. హైద్రాబాద్‌లో అత్యంత ఆధునికంగా నిర్మించిన కృష్ణా ఒబెరాయ్ హోటల్ రెండు అంతస్తులను తక్కువ ధరకు కొనుగోలు చేసుకోవడం కూడా పెట్టారు.

30. సారా బాట్లింగ్‌కోసం తమిళనాడులో పాడుబడివున్న బాట్లింగ్ యంత్రాలను ప్రభుత్వం తరఫున రెండున్నర కోట్లు పోసికొన్నారు.

31. రాష్ట్రంలో ఎక్కడా రెసిడెన్షియల్ పాఠశాలలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వ్యక్తుల పేర్లు పెట్టడంలేదు,

—కొరవ 10వ పేజీలో

జమీన్‌రైతు

తొలి గెలుపు!

నాగాలాండ్‌లో లభించిన విజయం ఇటీవలికాలంలో కాంగ్రెస్‌కు తొలిగెలుపనుకోవాలి. కేరళ మొదలు హర్యానావరకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెసేతర పార్టీలే గెల్చాయి. హర్యానా ఫలితం తర్వాత ఇక కాంగ్రెస్‌కు ఓటమి తప్పదనే అభిప్రాయం ఏర్పడటంకూడా జరిగింది. అటువంటిపరిస్థితులలో నాగాలాండ్‌లో గతపర్యాయంకంటే ఎక్కువస్థానాలతో, ఎవరిసహకారమూ అవసరం లేకుండా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే బలం కాంగ్రెస్‌కు లభించడం విశేషమే అవుతుంది.

హర్యానాలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకొని పోయినతర్వాత కాంగ్రెసేతరపక్షాలు సంబరపడిపోయాయి; రాబోయేకాలం తమదే నని మిరిమిరిన ఉత్సాహంతో, ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్‌మీద, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంమీద విజృంభించాయి; విరుచుకపడను ప్రారంభించాయి. నాగాలాండు ఫలితం కాంగ్రెసేతర ప్రతిపక్షాలు పెంచుకున్న ఆశలమీద చన్నీళ్ళు చల్లినట్లుగా వుంటుంది.

తమిళనాడులో ప్రాంతీయపార్టీ- అది ఏ. ఐ. ఎ. డి. ఎం. కె. గాని, డి. ఎం. కె. గాని- పాతుకొనిపోయివుండడం; ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపాటకు తిరుగులేకుండటం; పేరు లోక్‌దళ్‌దే అయినా, వ్యక్తిగతంగా దేవీలాల్‌మీద వున్న సానుభూతి- పంజాబ్ సమస్యపై హర్యానా ప్రజలకున్న అసంతృప్తికలసి ఆ రాష్ట్రంలో ఆ పార్టీ ఘన విజయం పొందడంతో మనదేశంలో భవిష్యత్తంతా ప్రాంతీయ పార్టీలదేననే అభిప్రాయం దృఢంగా నాటుకొనిపోయింది. అందువల్లనే గొప్పగొప్ప జాతీయపార్టీలనుకునేవే ప్రాంతీయ పార్టీల స్నేహసహకారాలను, ఆ నాయకుల సహాయాన్ని అర్థించేస్థితికి దిగజారాయి. సి. పి. ఎం. వంటి చేవగలిగిన పార్టీకూడా తనవ్యక్తిత్వాన్ని చంపుకొని ప్రాంతీయ పార్టీల తోకపట్టుకొని, వాటి దయాదాక్షిణ్యాలతో నాలుగు స్థానాలు సంపాదించుకోవాలనే దివాలాకోరు స్థితికి వచ్చాయి. ఇప్పుడు నాగాలాండ్‌లో ప్రాంతీయపార్టీలైన నాగా నేషనల్ డెమొక్రటిక్‌పార్టీ, నాగా పీపుల్స్ పార్టీలు పరాజయాన్ని పొందడాన్నిబట్టి ప్రాంతీయపార్టీలు, ఇతర ప్రతిపక్షాలు పునరాలోచనలో పడకతప్పదు.

హర్యానాలో దేవీలాల్ గెలుపుతర్వాత తెలుగుదేశంనేత ఎన్‌టీ రామారావుగారికి పట్టపగ్గాలు లేకుండా వుండినాయి. ఆ ఎన్నికలలో మొదట తాను ఏ పార్టీ పక్షంగా ప్రచారంచేయనని, కేవలం కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారంలో మాత్రం పాల్గొంటానని చెప్పిన రామారావు, గాలివాటం గమనించి చివరినిమిషంలో తన చైతన్యరథాన్ని లోక్‌దళ్ (బి) బాటకు త్రిప్పారు; ఆ పార్టీ గెలుపు తన వల్లనే ననిపించారు. ఆయన అనిపించడంకాదు, ఆయన సభలకు వచ్చిన జనప్రవాహాన్నిచూచి రామారావు ఆకర్షణ ఉత్తర భారత దేశీయులమీదకూడా బలంగా వున్నదనే అభిప్రాయం సర్వత్రా కలిగింది. హర్యానా ఎన్నికల ఫలితంతో అంతకు ముందు అడుగంటి వుండిన భారతదేశ నాయకత్వపు ఆశలు రామారావుగారిలో చిగురించాయి. అప్పటినుండి ఆయన జాతీయ రాజకీయాలలో ఒక బలమైనశక్తిగా కీలకమైనపాత్రను వహించడం మొదలుపెట్టారు. తుఫాను బీభత్సంతో రాష్ట్రం అస్తవ్యస్తంగావున్నా, శ్రీనివాసులురెడ్డి ధిక్కారంతో పార్టీ సంక్షోభంలోపడినా ముఖ్యమంత్రి రామారావు వాటినిపట్టించుకోకుండా నాగాలాండ్ కాంగ్రెస్ వ్యతిరేకప్రచారానికి పోయారంటే, తానుజాతీయనాయకుడైపోయాననేభావం ఆయనలో వుండబట్టేగదా! నాగాలాండ్ ఫలితాలు ఇప్పుడు రామారావు కండ్లు తెరిపిస్తాయి!

అరవై స్థానాలుగల నాగాలాండ్ శాసన సభలో 1982 ఎన్నికలలో ఇరవైనాలుగు సీట్లురాగా, ఈ సారి ముప్పయిమూడు వచ్చాయి. అట్లనే గతపర్యాయం ఇరవైనాలుగు సీటు పొందగలిగిన నాగా నేషనల్ డెమొక్రటిక్ పార్టీ ఈ పర్యాయం పద్దెనిమిదిమాత్రమే సంపాదించుకోగలిగింది. నాగా పీపుల్స్ పార్టీకి నామమాత్రం ఒక్క సీటురాగా, బి. జె. పి. పోటీచేసిన రెండూ పోగొట్టుకొన్నది. గత పర్యాయంకంటే ఈసారి కాంగ్రెస్‌బలాన్ని దాదాపు రెట్టింపు చేసుకోగలిగిందంటే, మంచిపేరు పలుకుబడిగలిగిన ముఖ్యమంత్రి హోకిషే సేమా నాయకత్వం దానికి వుండబట్టేననేసత్యాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తించగలగాలి!

జమీన్‌రైతు

26.11.1937

నెల్లూరు మునిసిపల్ మురుగ్దు

(నేటిముచ్చట)

అనేకరకాల అనేక సంవత్సరాలుగా రోడ్లకు ఒక్క దమ్మిడీకూడా ఖర్చు పెట్టకుండా [illegible] గత సంవత్సరం బడ్జెటు కమిటీవారు రు 15 లు వట్టువల్లి రోడ్లను ప్రత్యేకించుట, అందుకుతోడు ప్రస్తుత కమీషనరుగారు రోడ్ల విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించడం చూస్తే నెల్లూరు రోడ్లకు ఉత్క్రటత ప్రారంభమైనట్లుంది.

• • •

[illegible] మునిసిపల్ ఆఫీసును కాయాలు వద్ది వ్యాపారస్తులు [illegible] వరకు [illegible] ఎంతో మేలు చేసినవారౌతారు.

० ० ०

ప్రతి డిపార్టుమెంటులోను జనవనర [illegible] మునిసిపాల్టీకి రావలసిన ఆదాయాన్ని పోగొట్టుకో [illegible] జాగ్రత్త [illegible] దేశ్యబడగలరు.

గూడూరు తాలూకాలో వరదలు

స్వర్ణముఖి ప్రవాహము

[illegible]

కోట రేంజిలోని [illegible] 13 తేదీ మొదలు 18 వరకు వర్షము విశేషముగా కురిసినది. గ్రామపు [illegible] తెరువు కట్టకు 4 అడుగులు ఎత్తుగా పారుట చే గ్రామమంతయు నీరు

50 ఏళ్ల క్రితం ఈవారం

[illegible] 14 తేది స్వర్ణముఖి నది ప్రవాహము వరవలుగుండా గ్రామంలోకి వచ్చి గోరుకుట్టుమీద రోడ్డు పోయినది పరిణమించెను.

—[illegible] ప్రజలు

చల్లకాలువ తెగిపోవుట

గూడూరు తాలూకాలో చల్లకాలువ 16 తేది రాత్రి వర్షాధిక్యం వలన వరదవచ్చి [illegible] 5 గండ్లను. [illegible] ఒక గండివడి [illegible] నెల్లూరుపల్లె గ్రామము [illegible] 5 అడుగుల [illegible] రు 200 లు [illegible] సహాయము చేసిరి.

—[illegible] శంకరరెడ్డి

రంగు ఓటింగు కాగితాలు

ఎన్నికల ఓటింగు పద్ధతియందు మార్పు జరుగగలదని తెలియుచున్నది. బాలటుపేపరును రంగు పెట్టెలో వేయునప్పుడు [illegible] వాదనను [illegible] రంగు పెట్టెను బదులు కాగితము ఏర్పరుప బడును. [illegible] తన కిష్టము వచ్చిన రంగుకాగితమునిచ్చి, ఒక కవరులో పెట్టి పోలింగు ఆఫీసరు సమక్షంలో బాలట్ పెట్టెలో వేయవలెను. ఈ పద్ధతి [illegible] ఎన్నికలలో ప్రవేశపెట్టబడును.

వివిధ వార్తలు

[illegible] అస్తులపై [illegible] పారిశ్రామికులకు ద్రవ్య సహాయ్యము గావించుటకు ప్రభుత్వము చేయబడుచున్నది.

• • •

[illegible] వని ఒక స్త్రీకి [illegible]

పంటకాల్వలను పట్టించుకోరా?

పంటకాల్వలను నిర్లక్ష్యం చెయ్యడం వల్ల వర్షాకాలంలో, తుఫాను సమయంలో పెద్దయెత్తున నష్టంవంటిల్లుతున్నది. కృష్ణాపట్నం, పల్లూరుకాల్వను గత 16 20 ఏళ్లుగా మరమ్మతు చెయ్యలేదు. పూడిక వల్ల కాల్వలోనినీరు గ్రామంలోకి ప్రవేశించి ఇబ్బందులు కలుగచేస్తున్నది. కాకుపల్లి, పత్తిపాళెంలో మొన్నటి తుఫానుకు నీరు ఊళ్ళలోకి వచ్చేసి, గ్రామస్థులు పూరొదిలి పోవలసి వచ్చింది. వక్కలకాల్వ రెగ్యులేటర్ గత పదేళ్ళుగా రిపేరు చెయ్యలేదు. నర్సేపల్లి చెరువులోకి పోవలసిననీరు వక్కలకాలవద్వారా పొట్టింపారు, పోలంరాజ గుంట, పెనుబర్తి ప్రాంతాలలో పొలాలను ముంచేసింది. ఈ కాలువల మరమ్మతు తక్షణమే చేపట్టాలి.

నెల్లూరు -మెట్టా చంద్రశేఖరరెడ్డి

ఇద్దరూ ఇద్దరే

ఎన్టీ రామారావు, శ్రీనివాసులురెడ్డి ఏ విషయంలోనూ ఒకరికొకరు తీసిపోరు. వీరిద్దరూ వినుకొండవారో ఆరుకోట్ల ఆంధ్రులకు ఇప్పుడు బాగా అవగతం అవుతున్నది. పత్రికాప్రకటనల ద్వారా ఇద్దరూ గబ్బుపడుతున్నారు. పార్టీనుండి బయటకొచ్చా శ్రీనివాసులురెడ్డిగొప్పవాడేమీ కాలేదు. ఎవరినీతో, బంధుప్రీతితో కుళ్ళిపోయిన రామారావును, ఆయన అల్లుడు చంద్రబాబును మొన్నటివరకు భజన చేసింది ఈ శ్రీనివాసులురెడ్డికాదా? ఇప్పుడు తన పదవిపోయిందని రచ్చకెక్కాడు.

నెల్లూరు -కె. సుబ్రమణ్యం

నాగాలాండ్ విజయం అన్నకు గుణపాఠం

నాగాలాండ్‌లో కాంగ్రెస్ సాధించిన విజయం వ్యక్తిగతంగా ఎన్టీఆర్‌కు గుణపాఠం; దాపురెం ఈ మధ్య దేశంలో రాలావోట్ల కాంగ్రెస్ తెంపరించింది. దేశంలో ప్రాంతీయపార్టీల విజయాలకు ఎదురుదెబ్బ అన్నట్లుబ్బింది పరిస్థితి. రాష్ట్రంలో తుఫాను బాధితులను గంగలో తొక్కి, రామారావు సంబరపడుతూ నాగాలాండ్‌లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ ఘన విజయం సాధించడం అన్నకు గుణపాఠం. ప్రాంతీయపార్టీలు పతనానికి నాంది. కాంగ్రెస్‌కు నూతన ఉత్తేజం.

-కె. వి. నాగేశ్వరరావు

నార్తురాజుపాలెం

జనవాణి

—కొరవ 7వ పేజీలో

తుఫాను నష్టాలు: రైతులకు సూచనలు

రైతులోకం

శ్రీ జి. వెంకటేశ్వర రెడ్డి

వరుసగా వీచిన తుఫాను సంభవించిన తుఫానువల్ల జిల్లాలోని శ్రీకాళహస్తి మండలాలలో మొలగొలుకు వరి పైరు, అరటి, తమలపాకు తోటలు, యితర పంటల తోటలకు ఎక్కువ నష్టం సంభవించింది.

వ్యవసాయ విశ్వవిద్యాలయ నిపుణులు, వ్యవసాయశాఖ సిబ్బంది ఈ ప్రాంతాలలో పర్యటించి నష్టపోయిన పైరుల విషయంలో తీసుకోవలసిన తక్షణ చర్యల గురించి ఈ క్రింది సూచనలు చెప్తున్నారు.

మొలగొలుకు

శ్రీకాళహస్తి మండలములోని కొన్ని గ్రామాలలో పాక్షికంగాను, మరికొన్ని గ్రామములలో ఎక్కువ పూర్తిగాను మొలగొలుకు వరి పైరు దెబ్బతిన్నది. ఈ పంటపైన 30-40 రోజుల వయస్సు నుండి 60-70 రోజుల వయస్సు వరకు వున్నది. లేతపైరు అనేక పల్లపు ప్రాంతాలలో పూర్తిగా దెబ్బతినగా, ముదురు పైరు ఒక మోస్తరుగా దెబ్బతిన్నది. పాక్షికంగా దెబ్బతిన్న పైరు కాపాడుకొనవలెనన్న పూర్తిగా నీరు తీసివేసిన తరువాత లేత పైరుకు హెక్టారుకు 30 నుండి 40 కిలోల నత్రజని యిచ్చే ఎరువులను రెండు దఫాలుగా 7-10 రోజుల వ్యవధిలోను వేయవలెను. ముదురు పైరుకు హెక్టారుకు 20-30 కిలోల నత్రజని నిచ్చే ఎరువులు వేయవలెను. అనేక ప్రాంతాలలో ముదురు పైరు దాదాపు కరుకు దశకు వచ్చింది. కాబట్టి వెంటనే నత్రజని ఎరువులు వేయాలి.

తుఫాను తాకిడి వలన వరిపైరు ఆకు కొనల భాగం చిట్లిపోవడం జరిగింది. దీని వలన ఎండాకు తెగులు (బాక్టీరియల్ బ్లైట్) అనుకూల వాతావరణ పరిస్థితులలో సులభంగా సోకే అవకాశముంది. కాబట్టి నత్రజని ఎరువులు సిఫారసుచేసిన మోతాదులోనే వాడి ఈ తెగులు బారినుండి పైరును కాపాడుకోవాలి. నత్రజని ఎరువులు ఎక్కువ మోతాదులో వాడిన ఈ తెగులు వ్యాప్తి ఉధృతమౌతుంది. అంతేగాక తుఫాను వలన దెబ్బతిన్న ఈ వరిపైరుకు ఆకుముడత సోకే అవకాశాలు గూడా గలవు. ఈ తెగులుకూడా ఎక్కువ నత్రజని వాడిన పక్షములో ఉధృతమగుగలదు. కాబట్టి నత్రజని ఎరువులు మితముగా వాడవలెను. ఆకుముడత తెగులునుండి పైరును కాపాడుకొనవలెనన్న రెండున్నర మిల్లీలీటర్ల క్లోరోపైరిఫాస్ ఒక లీటరు నీటిలో కలిపిగాని లేక ఒకటిన్నర మిల్లీలీటర్ల మోనోక్రోటోఫాస్ ఒక లీటరు నీటిలో కలిపి ఎకరమునకు 150 నుండి 200 లీటర్ల మందు ద్రావణమును పిచికారి చేయవలెను.

పూర్తిగా దెబ్బతిన్న మొలగొలుకు పైరునందున్న యితర పరిస్థితులనుబట్టి అనువుగావున్న భూములలో డిసెంబరులో వేసుకొనదగు పైరుగాని వేసుకొనవచ్చును. వరిపైరును తీసివేసిన పొలములలో జింక్ ధాతు లోపమువచ్చే అవకాశమున్నది. కాబట్టి ఎకరమునకు 20 కిలోల జింక్ సల్ఫేట్ ను దుక్కిలోనే వేయవలయును. వరిపైరు సాగుచేయవలెనన్న నవంబరు ఆఖరులోగా ఐ. ఆర్. 20 రకమును వేసుకొనవచ్చును. నవంబరు నుండి డిసెంబరు ఆఖరు వరకు ఐ. ఆర్ 64 రకమును, డిసెంబరు 15కు పైన ఐ. యిటి. 1444, యం. టి. యు. ఆర్. 13989 రకాలు అనుకూలముగా వుండును. ఐ ఆర్. 64 రకము 120 రోజులలో కోతకువచ్చి దోమపోటు, అగ్గితెగులు, మొవ్వుపిప్పి మొదలగు చీడపీడను తట్టుకోగలదు.

తమలపాకు తోటలు

తీగెలు ప్రాకించిన అవిశె మొక్కలు విరిగిన తోటలలో సంవత్సరపు వయస్సున్న తీగెలను వెదుళ్ళ గడలపై ప్రాకించవలెను. పశువుల ఎరువును సమృద్ధిగావేసి తోటలను సంరక్షించి హెక్టారుకు (2½ ఎకరాలకు) 50 కిలోల నత్రజని ఎరువును 40 రోజుల వ్యవధిలో రెండు దఫాలుగా వేయవలెను. పడిపోయిన ముదురు తోటలలో తీగెలను వంచి చుట్టి మట్టి నేలపై ఎగద్రోసి నీరు కట్టవలెను. తరువాత చీకిన పశువుల ఎరువు ఆముదపు పిండితో కలిపివేయాలి. బూజు తెగుళ్ళు ఆశించకుండా క్యాప్టాన్ లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ మూడుగ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయవలెను.

—కొరవ 11వ పేజీలో

- ★ మొలగొలుకుకు పరిమితంగా యూరియా వేసి మందు చల్లాలి
- ★ ఆకుతోటల్లో తీగలను వెదుళ్లకు ప్రాకించాలి!
- ★ అరటి తోటల చుట్టూ రెండు వరుసల్లో అవిశ చెట్లు పెంచాలి!

జనక వాహనుడైన ఈశ్వరుని పేరిట వెలసినవి

భైరవరములు

ఊరు-పేరు

వావింటపర్తి కృష్ణారావు

భైరవుని పేరిట భైరవరములు ఉదయగిరి తాలూకాలో ఒకటి, వెంకటగిరి తాలూకాలో వొకటి వున్నవి. గూడూరు తాలూకాలో భైరవాసిత్తిప్ప అనే గ్రామం వుంది.

ఉదయగిరి తాలూకాలోని భైరవరం సమీపంలో భైరవకోన వుంది. అక్కడ 7వ శతాబ్దికి చెందిన పల్లవ సాంప్రదాయ బద్ధమైన గుహాలయములో భైరవమూర్తి వున్నారు. అందు భైరవుడు రూపాకారములోను లింగాకారములోను వేరు వేరుగా వున్నారు. ముంబయి (బొంబాయి) సమీపంలోని ఎలిఫెంటా గుహలలోని త్రిమూర్తిని పోలివున్నారు: ఇతడే భైరవమూర్తి.

'భైరు' అనే సంస్కృత పదానికి భయంకరుడు అని అర్థం వుంది. పరమేశ్వరుడగు శివుడు అష్టభయంకర రూపములు కల్గివున్నాడు. అవి:-

1) అసితాంగుడు - (నల్లని మోకాళ్ళు కలవాడు)
2) కాలుడు - (నల్లనివాడు)
3) చంద్రసూరుడు (చంద్రముఖుడు)
4) మహా భైరవుడు
5) రురుడు - (శునకవాహనుడు)
6) క్రోధనుడు - (కోపముకలవాడు)
7) సంహార భైరవుడు-(సంహారకుడు)
8) తామ్రచూడుడు-(తామ్రముఖుడు)

పై భయంకర రూపాలలో శివుడు సాధారణంగా శునకవాహనుడై తన కార్యక్రమాలను నిర్వర్తించుచుంటాడు. శునకవాహనుడైనందున ఈశ్వరునికి భైరవుడని పేరు వచ్చింది.

ఈ రూపాలలో ఆయన దేవేరి పేరు భద్రకాళి. ఆమెను భైరవి అని కూడా అంటారు.

మన పూర్వీకులు మహా విజ్ఞానులు; మారుమూల వుండే గ్రామాలకు కూడా ఎంతమంచి పేర్లు పెట్టారు! *

బాగారెడ్డి- ఆత్మకూరులో

కాంగ్రెస్‌వారి ఘాటుఘాటు ప్రసంగాలు!

తుఫాను పీడిత ప్రాంతాలను సందర్శించి, బాధితులను పరామర్శించడానికి కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎం. బాగారెడ్డి గారు మొన్న 21 వ తేదిన హైదరాబాదు నుండి వచ్చారు. మధ్యాహ్నం 12 గం. లకు ఆయన మంది, మార్బలంతో ఆత్మకూరు చేరుకున్నారు.

ఆత్మకూరు నగరం కరం కరంగా [illegible] తెలుగుదేశం పరిపాలనపట్ల

మోహన్ మంత్రీ, భలే భలే!

[illegible] జిల్లామంత్రి శ్రీ మోహన్ రెడ్డి తన పర్యటనలో సరికొత్త పద్ధతులను ప్రవేశపెట్టారు. సభ జరిగిన ప్రతి గ్రామంలో తన గజమాలలకు వందరూపాయలు ఇప్పించమని ఆయా కాపనసభ్యులను కోరడంట. మాకు తెలిసి ఆత్మకూరు తాలూకాలోని రెండు గ్రామాలలో ఇట్లా జరిగింది. అయితే కాపనసభ్యుడు రైతుల దగ్గర ఇప్పించాడో, లేక తనజేబులోంచే ఇచ్చాడో, అసలు ఇవ్వకుండా సాగనంపాడో మాకు తెలియదు.

తెలుగుదేశం మంత్రుల నీతి పాఠాలు ఇట్లా వుంటాయి!

తుఫాను వార్తలు- పర్యటనలు

ఎన్టీ రామారావు కల్లబొల్లి వాగ్దానాలు, మసిబూసి మారేడుకాయ చేసినట్లు కాంగ్రెస్ వారిలో ఇప్పుడున్నగా ఉత్సాహాన్ని కలిగించిన అగ్రహ వేశాలు ఒక్కసారిగా పెల్లుబికాయా అని



బాగారెడ్డి

పించింది; సభలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రామారావు పాలనను ధిక్కరించుకున్నారు; తెలుగుదేశంపైదుమ్మెత్తి పోశారు; తుఫాను తాకిడికి జిల్లాయావత్తు కృంగిపోయివుంటే తెలుగుమంత్రులొచ్చి ఇకిలిస్తున్న తుప్పు వాగ్దానాలు ప్రజల కడుపునింపుతాయా అని వారు ప్రశ్నించారు.

శ్రీ బాగారెడ్డివెంట ఉదయగిరి ఎమ్మెల్యే శ్రీ రాజమోహనరెడ్డి, నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, ఎన్. ఎస్. యు. ఐ. అధ్యక్షుడు శ్రీ సుధాకర రెడ్డి, మర్రిపాడు మండలాధ్యక్షుడు శ్రీ ఎం.వి.నారాయణరెడ్డి, అనంతసాగరం మండలాధ్యక్షుడు శ్రీ వెంకటరాజు శ్రీ ఆనం వంశీవరెడ్డి [illegible]. వీరిని ఆత్మకూరు ఎమ్మెల్యే డాక్టర్ బి సుందర రామిరెడ్డి స్వాగతించారు.

విజయమూరు, చంద్రపాడు భీమవరం, గ్రామాల్లో పాడైపోయిన ఆకుతోటలను, గండ్లుపడిన చెరువులను చూశారు. పర్యటనానంతరం ఇన్స్పెక్షన్ బంగ్లాలో సభ:

తుఫాను వచ్చి ఇన్నాళ్ళయినా బాధితులకు సహాయం అందించడంలో తెలుగుదేశం విఫలమైంది. 1982 లో విజయ భాస్కరరెడ్డిగారి హయాంలో సత్వర సహాయం అందించలేదా? ఇక్కడి నష్టాలను బాగారెడ్డిగారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం కలిగించాలన్నారు డాక్టర్‌గారు. వంశీవరెడ్డిగారు రాష్ట్రప్రభుత్వానికి [illegible] పడ్డిందా? తుఫాను అంచనాలు వేసే పటికి నిమ్మచెట్లకు పళ్ళి కాయలు వస్తాయి; అక్కడ (హైదరాబాద్‌లో) తెలుగునాయకులు [illegible] కొట్టుకున్నారు, వీరెన్ని కోట్లు మెక్కాడు అని "చీఫ్ లేమలు". లెక్క వేసుకుంటున్నారు

—కరవ 7వ పేజీలో

గ్రంథాలయోత్సవాలు

ముత్తుకూరు

ముత్తుకూరులో ఈనెల 14 నుండి 20 తేది వరకు తెలుగు విజ్ఞాన సమూదాన కేంద్రం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయి. వ్యాసరచన, ఆటలు, పాటలలో పోటీలు నిర్వహించారు. ముగింపు సభకు స్వాతంత్ర్య యోధుడు శ్రీ ఈదూరు సుందరరామిరెడ్డి అధ్యక్షించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డి.ఎ. శాంతకుమారి, శ్రీ [illegible] వేణుగోపాలరెడ్డి, శ్రీమతి డి. విక్టోరియారాణి పాల్గొన్నారు. లైబ్రేరియన్ శ్రీ వై. రాధాకృష్ణమూర్తి వందనాలు చెప్పారు.

అన్నారెడ్డిపాళెం

20 వ తారీఖు గ్రంథాలయ వారోత్సవాలు అన్నారెడ్డిపాళెం గడి నరసారెడ్డి స్మారక శాఖాగ్రంథాలయంలో జరిగాయి. లైబ్రేరియన్ శ్రీ కె. వెంకయ్య అధ్యక్షతలో 19 తేదీ ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా మహిళాదినోత్సవం జరిగింది. 20 తేది పాఠశాల విద్యార్థులకు [illegible] పంచారు.

విజయమూరు

విజయమూరు శాఖా గ్రంథాలయంలో వారోత్సవ ముగింపు సభకు విజయమూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు

—కరవ 10 వ పేజీలో

జిల్లావార్తలు-

ఇందుకూరుపేటలో ఇందిరమ్మ జయంతి

ఇందుకూరుపేట ప్రాథమిక పాఠశాలలో ఇందిరాగాంధీ మెమోరియల్ స్కాలర్‌షిప్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి ఉత్సవం జరిగింది. సభకు మండలాధ్యక్షుడు శ్రీ తెలగాద రామచంద్రారెడ్డి అధ్యక్షించారు. కమిటీ ఛైర్మన్ శ్రీ గుమ్మపాటి రామచంద్రారెడ్డి పాఠశాలకు చెందిన ఆరుగురు ఉత్తమ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులిచ్చారు. ప్రస్తుతం వున్న రెండు వేలకు తోడు, మరొక 5 వేలు పాఠశాల పేరిట బ్యాంకులో డిపాజిట్ చేసి, ఇంకా ఎక్కువ మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్పులిచ్చే ఏర్పాటు చేస్తానని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

తెగిన తీగలు ప్రాణాలు తీశాయి

తుఫానుదెబ్బకు తెగిపోయిన కరెంటు తీగలను అట్లేవుంచి కరెంటు సప్లయి పునరుద్ధరించారట. పొలంలో పనిచేస్తున్న ఆడ కూలీలకు పాపం తెలియక ఈ తీగలను తాకి, హరీమన్నారట మొన్న 18 తేది ఇందుకూరుపేట మండలం వరేన్య నగర్‌లో జరిగిన ఘోరం. చనిపోయిన యువతిపేరు సింగిసం సుబ్బులమ్మ (30) ఆట; మరొక యువతి కొయిలగట్ల నాగలక్ష్మి (20)ని ఆస్పత్రిలో చేర్చా

—కరవ 10వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

ఎవరు అనుకూలురు?

శ్రీవిజామలరెడ్డి గారికి స్వాగతం చెప్పాలని కాంగ్రెస్ నాయకులు జిల్లాలో ఎవరైనా వున్నారా!

"తిన్నింటివాసాలు లెక్కపెట్టడం ధర్మంకాదు" అంటూ శ్రీవిజామలరెడ్డి ఇక్కడ ఒక కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యానించారు. ఈ పురాత్త వైఖరి వ్యక్తిత్వంమీదలో మా జగ్రహణ్ణతంలేదు. మా 'యంగ్ ఫ్రంట్' ఒకరుకూడా శ్రీవిజామలరెడ్డిని కాంగ్రెస్‌లో చేర్పుకుంటే గూడూరు డివిజన్‌లో కాంగ్రెస్‌కు ఎదురే వుండదుగదా అన్నారు ఈ రెంటి అభిప్రాయాలను సమన్వయించుకుంటే రాతగిన ?ర్థమేమిటి? పాఠకులు వూహకే వదలుతున్నాము

నిలువు దోపిడి!

కోర్టుకు దక్షిణంగా కె. వి. సుబ్బారెడ్డి ఆంటి సమీపంలో కాపురంవుంటున్న అడిటర్ శ్రీ [illegible] సుధాకర్ దంపతులకి పట్టపగలు జరిగిన నిలువుదోపిడి కథ వివి సింహపురి మహిళాలోకం అదిరి పోతున్నది. అప్పుడే శ్రీ ఒంటరిగా ఇంట్లో వుండేది ఎట్లా? దొంగలను నమ్మే దెట్లా? అనే సమస్యలతో స్త్రీలు సతమత మవుతున్నారు.

సుధాకర్ కోర్టువెనుకవున్న కొత్త బిల్డింగ్లో ఒకదానిలో కాపురం వుంటు న్నారు 24 ఉదయం అతను ఆఫీసుకు పోయారు. అతని భార్య శ్రీమతి సుజాత రెండున్నర సంవత్సరాల కొడుకును నిద్రబుచ్చి బెడ్‌రూంలో వుంది. ముందు తలుపు గడివేసి సందువైపు తీసివుంది. పదిగంటల ప్రాంతం కొత్తగా చేరిన పనిమనిషి ఒక మగవాడ్ని వంటఇంట్లో పెట్టి, సుజాత వద్దకువచ్చి బొయ్యిమీద కూర చూసుకో మన్నదట ఆమె వంట ఇంట్లోకి అడుగు పెట్టగానే పనిమనిషి సందువైపు తలుపు గడివేసింది వంటఇంట్లోని మగమనిషి సుజాత నోరుమూసి కత్తులచూపి నిరిచి కట్టివేయగా పనిమనిషి ఆమె ఒంటిమీదనగా నోటికి ప్లాస్టర్ వేశారట ఆమెను పూజగదిలోపెట్టి తలుపు బిగించారు. ఈ గొడవలో లేచవచ్చిన సుధాకర్ బిడ్డ నోటికీ ప్లాస్టర్ తగిలించారట.

తర్వాత సుజాత చేతి గాజులు మెడలోని వడ్డాణం, బీరువా, కప్‌బోర్డుల లోని మొత్తం పన్నెండు సవరాల బంగారం, రూ 1400 ల డబ్బు తీసుకొని వెళ్ళిపోయారట సుజాత ఎట్లనో కట్టిపిన తాడుతెంపుకొని, తలుపుతీసుకొని హోటల్‌కివచ్చి, ధైర్యంచిక్కబట్టి భర్తకు ఫోన్‌చేసింది సుధాకర్ వచ్చారు ఆమె నోటమాటరాక, చేసైగలతో రూముచూపిం దట. ఆమెమెడ, చేతులు బోసిగా వుండ డాన్ని బట్టి అతను జరిగింది గ్రహించి పోలిస్‌కు రిపోర్టు చేశారు.

మొత్తం 25 సవర్ల బంగారం, రూ 14,00 లు డబ్బు పోయింది. 25 తేది విజయవాడ నుండి పోలిస్ కుక్కను పిలిపించారుగాని అది ఆటోపికి ఆంటు జాడ పట్టివ్వలేకపోయింది. కుక్క మద్రాసు బస్టాండులోకి వచ్చి కాపూరు బస్సుల నిలిచే మూల కూర్చున్నదట; బస్టాండు హోటల్‌లోని ఫామిలీగదిలోకి పోయి తిరిగివచ్చి అక్కడే కూర్చున్నదట; ఆ మూలకు వచ్చిన బస్సువంతా వాసనచూసి వదిలిందట. అంతేకాని అంతకేమీ 'క్లూ' ఇవ్వలేకపోయింది. దీన్ని బట్టి ఆ ఇద్దరు ఏదైనా బస్‌లో ఎక్కి పోయారా అని అనుమానించబడు తున్నది.

ఆ పనిమనిషి తనపేరు లక్ష్మి అని తాను కాపురంవుండేది రామమూర్తి నగర్‌లోనని చెప్పిందట; పేరు, అడ్రసు అబద్ధంగా వుంటాయని సుధాకర్ అభి ప్రాయం బంగారు పోయినా తల్లీబిడ్డలకు ఎటువంటి హాని జరగనందుకు సంతో షించాలి; టవున్‌లో పగలుకూడా రక్షణ లేకుండా పోయినందుకు విచారించాలి! సుధాకర్ శ్రీ వెంకటరత్నంనాయుడు బంధువట; గొల్లపల్లి స్వగ్రామం.

డి.ఎస్.పి. జనార్దనరెడ్డి దోపిడిదొంగలు దొరికారు

ఇంటలిజెన్స్ డి.ఎస్.పి. శ్రీ జనార్దన రెడ్డి ఇంట్లో జులైలో దోపిడి చేసిన పది మంది బందిపోట్లలో 60 వేలరూపాయల బంగారుతోటి ఇద్దరిని నెల్లూరు పోలిస్ 20 తేది పట్టుకున్నది. మొత్తం పోయిన సొత్తు లక్షామున్నయ్‌వేల విలువ గలది. దొరికినవారు కవ్వరాళ్ళతిప్పకు చెందిన గుత్తి రవి. తెలియాలు ఎలియ అట.

తక్కినవారు స్టూవర్ట్ పురమీయులుగా వుండవచ్చునని అనుమానిస్తున్నారు. ఈ కేసులో నెల్లూరు డి ఎస్ పి శ్రీ నరసింగరావు, నెల్లూరు రూరల్ ఎస్ ఐ శ్రీ ప్రసాద్ శ్రద్ధాసక్తులు అభి నందనీయం.

కళాప్రియుని దౌర్జన్యం

మైక్ ధార్టీలు అడగబోయిన ఎ. వి. సీతారామయ్యపై 'కళాప్రియ' కార్యదర్శి దౌర్జన్యం చేశాడట; అతని వంద్లుకూడా దెబ్బతిన్నాయి. పాతం, సీతారామయ్య పనిలేగపాము వంటివాడు: అతి సామ్యుడు.

పోలిస్ రిపోర్టు జరిగినట్లుంది అటు వంటి వాడిమీదనా దౌర్జన్యం? అనాగరి కంగా వుంది!

నెల్లూరు బజారు

మొలగొలుకు	పుట్టి	2000-00
ఐ. ఆర్. 20		1750-00
సన్నాలు		1600-00

నీటిమట్టం

సోమశిల రిజర్వాయరు	276 అ.
	(11 టి. ఎం. సి.)
కనిగిరి రిజర్వాయరు	20.55 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	8.15 అ.
నెల్లూరు చెరువు	16.4 అ.

ఇక 8.7 అడుగులు నీరువస్తే సోమ శిల రిజర్వాయరు నిండుతుందట

★

ప్రధాని నెల్లూరు వస్తున్నారు!



శ్రీ జలగం వెంగళరావుకూడా వస్తారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ డిసెం బరు 21 తేది నెల్లూరు వస్తున్నారు. ఆరోజు సాయంత్రం నాలుగు గంట లకు కాంగ్రెస్ భవనానికి ప్రారంభో త్సవం జరుపుతారు; తర్వాత బహి రంగసభలో పుపన్యసించి మద్రాసు పోతారు. తన ఈ కార్యక్రమాన్ని శ్రీ రాజీవ్ 26 తేది హైదరాబాదుకు వచ్చినప్పుడు శ్రీ జనార్దనరెడ్డికి స్వయంగా చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రధాని ఆరోజు మొన్నటి తుఫా నుకు తీవ్రంగా నష్టపడిన శ్రీకాకుళం జిల్లా ఉశ్కపాళెం గ్రామాన్ని చూచి; సింగరాయకొండ నుండి కారులో నే నెల్లూరు వస్తారట. జాతితోటి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కేంద్రమంత్రి శ్రీ జలగం వెంగళరావుకూడా వస్తారు.

ఈలోగా అనివార్యమైన అవాంత రాలేవైనా వస్తేతప్ప ప్రధాని ఈ కార్యక్రమంలో మార్పుండక పోవచ్చు

